
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
నంద్యాల
జిల్లా వార్తలు
5
మంగళవారం 4 నవంబరు 2025

సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

- మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్



అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు వచ్చిన అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరఫున నిరంతరం కృషిచేస్తామన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మంత్రితో రాష్ట్రంలోని పలుకీలక రాజకీయ అంశాలపై చర్చించారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ యుగంధర్

నిర్లక్ష్యం వహించరాదు : ఏఎస్పీ

నంద్యాల టౌన్ , నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజల నుంచి వచ్చే సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ యుగంధర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు వచ్చిన సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని పోలీసులను ఆదేశించారు. ఎవరూ కూడా నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి 102 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఎక్కువగా కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేయడం, పొలం, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు ఎక్కువగా వచ్చినట్లు పేర్కొన్నారు.

గడువులోగా అర్జీలు పరిష్కరించండి

- కలెక్టర్ రాజకుమారి



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల నూనెపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ఆమెతో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుపాను కారణంగా కూలిన మట్టిమిద్దెలు, పంట నష్టాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు అందిన పంట నష్ట నివేదికలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే సిద్ధంచేసి జిల్లాకార్యాలయానికి సమర్పించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందే విధంగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వాగులు, వంకలు, చెరువులకు గండ్లు పడి ఉంటే మరమ్మతులు చేపట్టే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పొదుపు మహిళల అభివృద్ధికి శ్రీకారం

- సెర్ప్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టరు శ్రీధర్‌రావు

రుద్రవరం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా 260 మండలాల్లో ప్రత్యేకనిధి రూ.50కోట్లతో పొదుపు మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని సెర్ప్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టరు శ్రీధర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని వెలుగు కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి పొదుపు మహిళకు లెక్క తెలిసేలా కొత్తగా 'మన డబ్బులు- మన లెక్క' అనే యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందు బాటులోకి తెచ్చిందన్నారు. రాష్ట్రంలో 8,32,359 పొదుపు సంఘాలున్నాయన్నారు. మొబైల్ బుక్ కీపింగ్ రాష్ట్రవ్యాప్తంగా 93.08 శాతం పూర్తయిందన్నారు. డీపీఎం హనుమంతనాయక్, ఏపీఎంలు పూర్ణాహుతి, ఏపీఎం వసంతకుమారి, సీసీలు పాల్గొన్నారు.

రీ సర్వే త్వరగా పూర్తి చేయండి

- డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి



వేంపెంటలో రీ సర్వేను తనిఖీ చేస్తున్న డీడీ శ్రీధర్‌రెడ్డి

పాములపాడు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా నిర్వహిస్తున్న రీసర్వేను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని ల్యాండ్స్ రికార్డు డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేంపెంటలో నిర్వహిస్తున్న రీసర్వేను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా డీడీ మాట్లాడుతూ పొలాలు సర్వే చేసేటప్పుడు రెండురోజులు ముందు నోటీసులిచ్చి కొలవాలన్నారు. రైతులకు జాయింట్ ఎల్‌పీఎం పెట్టరాదని, పొలాలకు హద్దులు లేకుంటే, కుటుంబ సభ్యుల సమ్మతి మేరకు భాగాలుగా విభజించాలని తెలిపారు. డీటీ సుప్రియ, డీఐఓఎస్ ఉమాపతి, మండల సర్వేయర్ కలిముల్లా, భాస్కర్, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రక్షణ లేదు

- పాణ్యంకు చేరిన పాదయాత్ర



పాణ్యం చేరుకున్న న్యాయవాదుల పాదయాత్ర

పాణ్యం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో న్యాయవాదులకు వృత్తిరీత్యా రక్షణ కొరవడిందని, లాయర్ల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న చైతన్య పాదయాత్ర వేదిక నాయకుడు లక్ష్మీశెట్టి క్రిష్ణప్రసాద్ అన్నారు. ఈనెల 1న డోన్‌లో ఆరంభించిన పాదయాత్ర సోమవారం పాణ్యం చేరుకుంది. ఈసందర్భంగా న్యాయవాదులు కార్తీక్, విజయ్‌కుమార్ పాదయాత్రగా వచ్చినవారికి స్వాగతం పలికారు. ఈసందర్భంగా క్రిష్ణప్రసాద్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణకై చేపట్టిన పాదయాత్ర బృందం సీఎం, ఉప ముఖ్యమంత్రి, గవర్నర్‌లను కలసి తమ సమస్యలను విన్నవించుకుంటుందన్నారు.

శ్రీశైలానికి నిలకడగా వరద

శ్రీశైలం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల జలాశయానికి వరద నిలకడగా కొనసాగుతోంది. సోమవారం జూరాల ప్రాజెక్టు విద్యుదుత్పత్తి ద్వార 30,681 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 13,437 క్యూసెక్కుల నీరు విడుదల కాగా సాయంత్రానికి శ్రీశైల జలాశయానికి 17,188 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరినట్లు అధికారులు తెలిపారు. నీటిమట్టం 885 అడుగులకుగాను 883.60అడుగులు, నీటిసామర్థ్యం 215.80 టీఎంసీలకుగాను 207.84 టీఎంసీలుగా ఉన్నాయి.

డెంగీతో బాలుడి మృతి

కోడుమూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలో నివాసం ఉంటున్న షేక్షావలి, హసీనా దంపతుల కుమారుడు రోషన్ (8) డెంగ్యీతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. వివరాలు.. షేక్షావలి స్వగ్రామ గోనెగండ్ల మండల ఎర్రబాడు కాగా పట్టణంలోని ఎరువుల దుకాణంలో పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు రోషన్ స్థానిక క్రీసెంట్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. 20 రోజుల కిందట తీవ్రమైన జ్వరం రావడంతో ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించారు. జ్వరం తగ్గక పోవడంతో కర్నూలులోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా కోలుకోలేక మృతిచెందాడు. విద్యార్థి మృతి పట్ల పాఠశాల యాజమాన్యం ఖాజావలి, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

సంజామల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): అక్కంపల్లెలో అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్.ఐ రమణయ్య సోమవారం తెలిపారు. గ్రామానికి చెందిన కుళాయి రెడ్డి (47) మృతదేహం పాలేరువాగులో లభ్యమైందన్నారు. ఈ నెల 2న కుళాయి రెడ్డి సంజామలకు వస్తుండగా పాలేరువాగు ప్రవాహానికి కొట్టుకుపోయాడు. మృతుడి భార్య శివపార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా కొత్తపల్లె - సంజామల మధ్య పాలేరువాగులో మృతదేహం లభ్యమైంది. అక్కడే మృతదేహానికి అక్కడే శవ పరీక్ష చేయించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ వివరించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

డోన్ టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): డోన్ నుంచి గుంతకల్లు రైల్వే లైన్ పట్టాల మధ్యలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. జీఆర్పీ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడికి 35 ఏళ్ల వయసు ఉంటుందని, మృతదేహం మీద నలుపు, తెలుపు రంగు డిజైన్ గీతల ఫుల్ హ్యాండ్స్ షర్టు, నశ్యం కలర్ ప్యాంట్, రెండు పొరల మొలతాడు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

హంద్రీ నీవాలో మృతదేహం లభ్యం

కర్నూలు క్రైం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం గ్రామం వద్ద హంద్రీనీవా కాలువలో మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. పూర్తిగా కుళ్లిపోయి గుర్తు పట్టలేని స్థితిలో ఉంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసిన వారు 9121101065 నంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్ఐ ధనుంజయ తెలిపారు.

ఆత్యహత్యాయత్నం చేసిన యువకుడి మృతి

- ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

కర్నూలు క్రైం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పోలీసులు కొట్టారని మనస్తాపానికి గురై పురుగుల మందు తాగిన కోటేశ్వరరావు (21) కోలుకోలేక సోమవారం సాయంత్రం మృతి చెందాడు. వివరాల మేరకు.. గద్వాల జిల్లా మానోపాడు మండలం కొర్విపాడు చెందిన కోటేశ్వరరావును ఓ బాలిక అదృశ్యం కేసులో నాలుగో పట్టణ పోలీసులు స్టేషన్‌కు పిలిపించి విచారణ చేశారు. తనను కొట్టారనే మనస్తాపానికి గురైన యువకుడు రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగిన విషయం విదితమే.. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందాడు. కోటేశ్వరరావు మృతికి పోలీసులే కారణమంటూ మృతుని బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐలు నాగరాజురావు, శేషయ్య, పార్థసారధి, తేజోమూర్తి, తబ్రేజ్ సిబ్బందితో చేరుకుని బాధితులతో మాట్లాడారు. ఎట్టకేలకురాత్రి 10 గంటలకు ఎ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మార్చురీకి తరలించారు. అయితే కేసు నమోదుపై స్పష్టత రాలేదు.

టీవీ మెకానిక్‌పై దాడి

పత్తికొండ టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): టీవీ మెనానిక్ పులికొండపై సోమవారం దాడి జరిగింది. ఈ ఘటన సోమవారం రాత్రి పత్తికొండ పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన పులికొండ గుత్తి టర్నింగ్‌లో టీవీ షాపును పెట్టుకుని మెకానిక్ పని చేస్తూ జీవిస్తున్నాడు. పట్టణానికి చెందిన వంశీ అనే యువకుడికి, పులికొండకు కొన్నేళ్లుగా వ్యక్తిగత గొడవలు ఉన్నాయి. రాత్రి 7 గంటల సమయంలో పులికొండపై వంశీ రాడ్‌తో తలపైన కొట్టి గాయపరిచాడు. దీంతో పులికొండ తీవ్రంగా గాయపడి పడిపోయాడు. స్థానికులు ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు పత్తికొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు

గోస్పాడు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పసురపాడు గ్రామంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలయ్యాయి. అక్షయ్ కుమార్ అనే విద్యార్థి పసురపాడు ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. ఉదయం స్కూల్‌కు వెళ్లేందుకు రోడ్డువెంట వెళుతుండగా వేగంగా వచ్చిన మోటార్ సైకిల్ విద్యార్థిని బలంగా ఢీకొట్టింది. గాయపడిన విద్యార్థి అక్షయ్‌కుమార్‌ను నంద్యాలలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. విద్యార్థికి కాలు ఫ్రాక్చర్ అయినట్లు డాక్టర్లు చెప్పారని ఎంఈవో అబ్దుల్ కరీం తెలిపారు. గోస్పాడు పోలీసుల దృష్టికి తీసికెళ్లినట్లు తెలిపారు.



విద్యార్థిని పరామర్శిస్తున్న ఎంఈవో అబ్దుల్‌కరీం

బనగానపల్లెలో చోరీ



పరిశీలిస్తున్న సీఐ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది

బనగానపల్లె, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో సోమవారం చోరీ జరిగినట్లు బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎన్‌జీవో కాలనీలో నివసిస్తున్న దూదేకుల నాగరాజు యాగంటిపల్లెలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆయన విధులకు వెళ్లాక, భార్య హుసేనమ్మ ఇంటికి తాళం వేసి యాగంటి క్షేత్రానికి బయలుదేరారు. ఇంటికి వచ్చాక.. తాళం పగులగొట్టి బీరువా లోని 15 తులాల బంగారును, రూ.20వేల నగదును దొంగలు చోరీ చేసినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సీఐ ప్రవీణ్‌కుమార్, పోలీస్‌సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. టీచర్ నాగరాజు ఫిర్యాదు మేరకు చోరీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సీసీఐ కేంద్రాన్ని పరిశీలించిన జేడీ

ఎమ్మిగనూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని మంత్రాలయం రోడ్డులో ఉన్న శివ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్ పరిశీలించారు. సోమవారం ఆయన స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో అధికారులతో మాట్లాడారు. అనంతరం సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి పత్తి కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇల కైలాసం.. శ్రీశైలం

- పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం
- ఆది దంపతులకు ప్రత్యేక పూజలు
- పోటెత్తిన భక్తులు
- శ్రీశైలానికి కార్తీక శోభ



పుష్కరిణి వద్ద లక్షదీపోత్సవం







శ్రీశైలం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): భూలోక కైలాసంగా శ్రీశైలం బాసిల్లుతోంది. కార్తీక రెండో సోమవారం శాస్త్రోక్త పూజలను నిర్వహించారు. సాయంకాలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆలయ ఉత్సవంగా పుష్కరిణి వద్దకు తోడ్కొని వచ్చి ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన వేదికపై ఆసీనుల చేసి పూజా క్రతువులు జరిపించారు. పుష్కరిణికి దశవిధ హారతులను ఇచ్చారు. పుష్కరిణి నాలుగువైపులా లక్షదీపోత్సవాన్ని నిర్వహించి శివ సేవకులు భక్తులు దీపాలు వెలిగించుకోవటానికి అవకాశం కల్పించారు. కార్తీక మాసంలో దశవిధ హారతులను దర్శించడంతో సకల సౌభాగ్యాలు కలుగుతాయని నమ్మకం. లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతిని దర్శించుకోడానికి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్నారని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. కోవూరు నియోజవకర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుడు దేవకి వేంకటేశ్వర్లు, ఎడిటర్ అనిల్‌కుమార్, ఈఈ నర్సింహారెడ్డి, డీఈ శాస్త్రి, ఏఈవోలు, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.



హారతి ఇస్తున్న అర్చకుడు



గ్రామోత్సవం

మహానందికి పోటెత్తిన భక్తులు

కార్తీక దీపాలు వెలిగించిన మహిళలు



మహానందిలో దర్శనంకోసం క్యూలో నిల్చొన్న భక్తులు

మహానంది, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కార్తీక రెండో సోమవారం కావడంతో మహానంది క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో వేకువజామున స్వామి అమ్మవార్లకు నిర్వహించే మహామంగళ హారతులతో పాటు ప్రత్యేక పూజలు అర్చకులు చేశారు. ఉదయం నాలుగు గంటల నుంచే భక్తులకు దర్శనం ఏర్పాటుచేశారు. ఆలయ ప్రాంగణంలోని కోనేర్లల్లో భక్తులు కార్తీక పుణ్య స్నానాలను కుటుంబ సమేతంగా ఆచరించారు. మహిళలు నాగులకట్టతో పాటు మహా ముఖద్వారం ముందు కార్తీక దీపాలను వెలిగించారు. అభిషేక ప్రియుడైన మహానందీశ్వరునికి 54 సామూహిక అభిషేకాలు, పదుల సంఖ్యలో కేదారేశ్వర నోములను నోచుకున్నారు. రాత్రి 7గంటల నుంచి రెండో ప్రాకారంలోని కోనేరుకు ఆలయ అర్చకులు జలహారతిని ఇచ్చారు. ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, నీలకంఠేశ్వరరాజు, పసుపుల సుబ్బారెడ్డితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

కాల్వబుగ్గలో పూజలు

ఓర్వకల్లు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం రెండో సోమవారం కావడంతో ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు తరలిచ్చారు. కోనేటిలో స్నానం అనంతరం శివలింగానికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి ఉసిరిచెట్టుకు పూజలు చేశారు. స్వామి అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు కల్లె లక్ష్మీనారాయణ శర్మ, కల్లె లక్ష్మీనరసింహ శర్మ పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో కాల్వబుగ్గ మాజీ చైర్మన్ చంద్రపెద్దస్వామి, హుశేనాపురం సర్పంచ్ చంద్ర గోవర్ధనమ్మ ఆధ్వర్యంలో పుష్పాలంకరణ చేశారు. ఆలయ ఈవో మద్దిలేటి, ఆలయ చైర్మన్ కాటినేని నారాయణ, ధర్మకర్త కాకి దేవేంద్ర ఆధ్వర్యంలో కమిటీ సహకారంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించారు

ఎయిడ్స్ రహిత జిల్లా సాధనకు కృషి చేద్దాం

- నూతన మొబైల్ ఐసీటీసీ వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్



వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు హాస్పిటల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాను ఎయిడ్స్ రహితంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ డా.సిరి సూచించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా కర్నూలుకు చేరుకున్న నూతన మొబైల్ ఐసీటీసీ వాహనాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. జిల్లాలోని హై రిస్క్ ప్రాంతాలక వెళ్లి పరీక్షలు చేసేలా ప్రనాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వో డా.ఎల్.భాస్కర్‌ను ఆదేశించారు. ప్రతి ఒక్కరు హెచ్ఐవీ పరీక్ష చేయించకుని వారి స్థితిని తెలుసుకోవాలన్నారు. సమస్య ఉన్న వారు జీవితకాలం మందులు వాడాలని సూచించారు. డీఎంహెచ్‌వో డా.ఎల్.భాస్కర్ మాట్లాడుతూ మొబైల్ వాహనం ద్వారా జిల్లాలో హెచ్ఐవీ, సుఖ వ్యాధులపై అవగాహన, కౌన్సెలింగ్, పరీక్షలు చేస్తామన్నారు. క డీఆర్వో వెంకటనారాయణమ్మ, డీసీహెచ్ఎస్ డా.ఎస్.జఫరుల్లా, డీఎంవో ఏ.నూకరాజు, ఏపీ సాక్స్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలిహైదర్, ఎస్‌వో దేవీశంకర్‌గౌడ్, క్లస్టర్ పీవో రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఎంపీ జోక్యంతో సమస్య పరిష్కారం

గూడూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎంపీ బస్తిపాటి నాగరాజు జోక్యంతో పత్తి రైతుల సమస్య పరిష్కరమైంది. సోమవారం పెంచికలపాడు సీసీఐ కేంద్రంలో పత్తి కొనుగోల్లు ఆగిపోవడంతో రైతులు రోడ్డుపై బైఠాయించారు. ఈ క్రాప్‌లో నమోదు చేసుకుని, కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోగా మెసేజ్ రావడంతో రైతులు సోమవారం సీసీఐ కేంద్రానికి పత్తి లోడ్‌ను తీసుకొచ్చారు. తీరా ఇక్కడకు రాగా, తమకు వివరాలు రాలేదంటూ సీసీఐ కేంద్రం అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహించి రోడ్డుపై బైఠాయిం చారు దీంతో వాహనాలు నిలిచిపోయాయి. అటుగా వెళ్తున్న ఎంపీ ఆగి, సమస్యను తెలుసుకుని, సీసీఐ కేంద్రానికి వెళ్ళి అధికారులతో మాట్లాడారు. డిల్లీలోని సీసీఐ అధికారులతో మాట్లాడి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. సరిచేయడంతో పత్తికొనుగోళ్లు ప్రారంభించారు.



రైతులతో మాట్లాడుతున్న ఎంపీ నాగరాజు

షటిల్ బ్యాడ్మింటన్, చెస్‌లో విజేతలుగా నిలవాలి

- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్



షటిల్ బాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ఫిరోజ్

నంద్యాల హాస్పిటల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు, చిత్తూరు జిల్లాల్లో జరిగే రాష్ట్రస్థాయి చెస్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలుగా నిలవాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ఆకాంక్షించారు. సోమవారం బొమ్మల సత్రంలోని నంది బ్యాడ్మింటన్ అకాడమీలో ఎస్జీఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్, చెస్ జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో ప్రతిభచూపి నంద్యాలకు పేరు తేవాలన్నారు. క్రీడలకు ఎప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని, నంద్యాల కీర్తి పతాకాన్ని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎగురవేయాలన్నారు. స్కూల్‌గేమ్స్ జిల్లా కార్యదర్శులు బి.విశ్వనాథ్, ఆశాజ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈపోటీల్లో జిల్లావ్యాప్తంగా 350మంది పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు. నందిగ్రూప్ చైర్మన్ సుజల క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు. డీఈవో జనార్దన్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభా కాంక్షలు తెలిపారు. ఏపీ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర గౌరవ చైర్మన్ నిమ్మకాయల సుధాకర్, వ్యవస్థాపక అధ్యక్షుడు ఏపీరెడ్డి, ఉర్దూ అకాడమిక్ డైరెక్టర్ అస్మద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి దండెనాగరాజు, సురేష్‌నాయుడు, బుచ్చిబాబు, మౌలాలి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రమాదంపై సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆరా



ప్రమాదం స్థలంలో పరిశీలిస్తున్న ప్రతినిధులు

కర్నూలు క్రైం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై సేవ్ లైఫ్ ఫౌండేషన్ బృందం ఆరా తీసింది. ప్రతినిధి మల్లికార్జున పాటిల్‌తో పాటు మరో ముగ్గురు సోమవారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరుపై పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం వెంట పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య, తాలుకా సీఐ తేజామూర్తి, ఎస్ఐ ధనుంజయలు ఉన్నారు.

జాతీయ రహదారుల అధికారి పరిశీలన

బస్సు ప్రమాద ఘటన స్థలాన్ని జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ వరుణ్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. జాతీయ రహదారిలో ఏమైనా లోపాలు ఉన్నాయా అని పరిశీలించారు. పోలీసులు, రవాణా శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఎంవీఐ నాగరాజు నాయక్ ఉన్నారు.

దేశానికే ఆదర్శం కండి

- బ్యాంకులో వాటాదారులుగా చేరండి
- నెలకు రూ.5వేలు చెల్లించండి..
- పొదుపు మహిళలతో ఓర్వకల్లు మండల సమాఖ్య గౌరవ సలహాదారురాలు విజయభారతి



సమావేశంలో మాట్లాడుతున్న విజయభారతి

ఓర్వకల్లు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లు పొదుపు మహిళలు మహిళా బ్యాంకులో వాటాదారులుగా చేరి దేశానికే ఆదర్శంగా నిలవాలని పొదుపులక్ష్మి మండల సమాఖ్య గౌరవ సలహాదారాలు విజయభారతి సూచించారు. సోమవారం ఓర్వకల్లులోని మండల సమాఖ్య శిక్షణా భవనంలో మండల మహిళా సమాఖ్య మహిళా బ్యాంకు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విజయభారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని విజయభారతి ప్రారంభించారు. ప్రతి సంఘం మహిళా బ్యాంకులో వాటాదారులుగా చేరి నెలకు రూ.5వేలు చెల్లించినట్లయితే.. మహిళలు బ్యాంకు హక్కుదారులుగా మారి రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికి 475 సంఘాలు వాటాదారులుగా నమోదు చేసుకున్నాయన్నారు. లీడర్లు, మహిళా బ్యాంకు బోర్డు డైరెక్టర్లు, ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

'చెరువు భూములు పేదలకే ఇవ్వాలి'

బండిఆత్మకూరు, నవంబరు3(ఆంధ్రజ్యోతి): ఏళ్లగా అనుభవంలో ఉన్న చెరువు భూములను పేదలకే ఇవ్వాలని పలు ప్రజా సంఘల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దారు పద్మావతమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి నరసింహా నాయక్ , జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్, సీఐటీయూ జిల్లా నాయకుడు రత్నమయ్య, వ్యకాస మండల అధ్యక్షుడు కుళాయిస్వామి, ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, సీఐటీయు రామచంద్రుడు, రాజు , యోహాన్ పాల్గొన్నారు.

నాపరాతికి రాయల్టీ మినహాయించాలి

మిడుతూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): నాపరాతికి రాయల్టీ మినహాయించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రఘురామ్మూర్తి అన్నారు. సోమవారం నాపరాతి గనుల యజమానుల కార్మిక కార్యాచరణ మండల కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు, కో కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దారు శ్రీనివాసులకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పీరు సాహేబ్ పేట, నాగలూటి, దామగట్ల, బ్రాహ్మణ కొట్కూరు గని కార్మికులు రామకృష్ణ, వీర స్వామి, సుభాన్, మల్లికార్జున, మద్దిలేటి పాల్గొన్నారు.

ఘనంగా బాల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

మిడుతూరు, నవంబరు3(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెరుకుచెర్ల బాట సమీపంలో నిర్మించిన బాల అంజనేయస్వామి ఆలయం, విగ్రహ ప్రతిష్ఠ సోమవారం మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, టీడీపీ నాయకులు శివానంద రెడ్డి, గౌరు వెంకట రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రసాద రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, కాత రమేష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మాణానికి ఆర్థిక సాయం

నందికొట్కూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రతి ఇంటికి మరుగుదొడ్డి'కి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. అర్హులైన వారు సచివాలయ కార్యదర్శి, మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చైర్మన్ సూచించారు.

మార్మోగిన శివాలయాలు

- కిటకిటలాడిన ఆలయాలు
- కార్తీక పూజలు చేసిన భక్తులు
- దీపాలు వెలిగించిన మహిళలు

నంద్యాల కల్చరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కార్తీక రెండవ సోమవారం సందర్భంగా పట్టణంలోని అన్ని శివాలయాలలో భక్తులు ప్రాత:కాల పూజలు నిర్వహించారు. ప్రథమనందీశ్వరాలయంలో శివయ్యను దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు, ఆకాశదీపాలను వెలిగించారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలకు నిర్వాహకులు సన్మానించారు. వేదపండితులు ఆశీర్వాదించారు. కార్యక్రమంలో ఈవో చంద్రుడు, చలంబాబు, అర్చకులు ప్రవీణ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: నల్లమల అటవీ ప్రాంతంతో వెలసిన ఓంకార క్షేత్రం ఓంకార నాదంతో హోరెత్తింది. పవిత్ర కార్తీకమాసం రెండవ సోమవారం జిల్లాలోని పలుప్రాంతల నుంచి భక్తులు తరలివచ్చారు. గంగా,ఉమా సమేత సిద్ధేశ్వర స్వామి అభిషేకాలు, అర్చనలు, సహస్రనామ భిల్వార్చన చైర్మన్ చెన్నారెడ్డి, ఈవో ఆకృతి నాగప్రసాద్‌ల సమక్షంలో అర్చకులు నిర్వహించారు. స్వామివార్లను భక్తులు దర్శించుకొని అభయాంజనేయ స్వామి కట్టపైన కార్తీక దీపాలు వెలిగించారు. కొండలపై వెలసిన పద్మావతి సహిత శ్రీనివాస, కామాక్షి అమ్మవారి ఆలయాలను భక్తలు దర్శించుకున్నారు. భక్తులకు కాశిరెడ్డినాయన ఆశ్రమంలో, బండిఆత్మకూరు వారాధి సమీపాన వీరభద్ర స్వామి వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు.



నంద్యాల ప్రథమనందీశ్వరాలయంలో దీపాలు వెలిగిస్తున్నభక్తులు



బండిఆత్మకూరు: ఓంకారం క్షేత్రంలో సహస్ర బిల్వార్చన నిర్వహిస్తున్న భక్తులు

ఆత్మకూరు: పట్టణంలోని వేంకటేశ్వరుడి ఆలయంలో సోమవారం కార్తీక మాసోత్సవ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలోని స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో వున్న ఉసిరి, తులసిచెట్లకు పూజలు చేశారు. సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు అనిల్‌కుమార్, శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వంగాల శివ రామిరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు రామయ్య, భక్తులు పాల్గొన్నారు.

గడివేముల: మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో వెలసిన దుర్గాభోగేశ్వర ఆలయం కార్తీక సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ప్రధాన అర్చకుడు శ్యామ్ సుందర్‌శర్మ దుర్గాభోగేశ్వరుడికి పంచామృతాభిషేకాలను నిర్వహించారు. గిరిధర్‌శర్మ త్రిపురాంబ సమేత పాలకేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.



ఆత్మకూరులో ఉసిరిచెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు



గడివేములలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ప్యానళ్లు ఏర్పాటు చేసుకుంటే ఉచిత విద్యుత్

- కలెక్టర్ రాజకుమారి
- పీఎం సూర్యఘర్ పథకంపై సమీక్ష

నంద్యాల నూనెపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పీఎం సూర్యఘర్ పథకం ద్వారా రూఫ్‌టాప్ ఉన్న ప్రతి ఇంటికి సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా సుమారు 25ఏళ్ల పాటు ఉచిత విద్యుత్ పొందే అవకాశముందని కలెక్టర్ రాజకుమారి అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పీజీఆర్ఎస్ హాల్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం, కలెక్టర్ పీఎం సూర్యఘర్ పథకం అమలు, పురోగతిపై అధికా రులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు తక్కువ రావడమే కాకుండా, ఉత్పత్తి అయిన అదనపు విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. జిల్లాలో ఈ పథకం అమలుకు భాగంగా ఐదు మండలాల్లో ఐదు గ్రామాలను మోడల్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. శిరివెళ్ల, వెలుగోడు, బనగానపల్లి, నందికొట్కూరు, డోన్ మండలాల్లోని గోవిందపల్లె, వేల్పనూరు, నందవరం, వడ్డెమాను, చిన్నమల్కాపురం గ్రామాల్లోని ప్రతి ఇంటికీ సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసే పనులను ఆరు నెలల కాలవ్యవధిలో వందశాతం పూర్తి చేస్తే, సదరు గ్రామానికి కేంద్రప్రభుత్వం కోటి రూపాయల అభివృద్ధి నిధులు మంజూరు చేస్తుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ పథకాన్ని విజయవంతం చేసేందుకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నియోజకవర్గ స్పెషల్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్వో రామునాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

ఈవీ ఛార్జింగ్ స్టేషన్లకు అనువైన ప్రదేశాలను గుర్తించండి

నంద్యాలలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయల వ్యయంతో దేశవ్యాప్తంగా ఈ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టిందన్నారు. వంద శాతం సబ్సిడీతో ఛార్జింగ్ స్టేషన్లు నెలకొల్పే అవకాశముందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో స్థలాలను గుర్తించి వారం రోజుల్లో నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ

నంద్యాల హాస్పిటల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందని కనోయింగ్ రాష్ట్ర లీగల్ అడ్వయిజర్ పబ్బతి అపర్ణ అన్నారు. సోమవారం నూనెపల్లె పురపాలక ఉన్నత పాఠశాల మైదానంలో ఎస్జీఎఫ్ నంద్యాల డివిజన్ స్థాయి బాలికల ఆటల పోటీలను నిర్వహించారు.

కనోయింగ్ రాష్ట్ర లీగల్ అడ్వయిజర్ పబ్బతి అపర్ణ, డాక్టర్ ఆరిఫాభాను పాల్గొని క్రీడలను ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం పీవీ సుబ్బయ్య అధ్యక్షతన, జిల్లా ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆశాజ్యోతి, డివిజన్ కార్యదర్శి శివకుమార్ పోటీలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత స్థానాలు సాధించేందుకు నిరంతర సాధన చేయాలన్నారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నారు. నంద్యాల డివిజన్‌లో 13మండలాల నుంచి 700మంది బాలికలు పాల్గొన్నట్లు డివిజన్ కార్యదర్శి వి.శివకుమార్ తెలిపారు. అండర్-14, 17బాలికల వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి బత్తుల రవి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, బాబు, భరత్, రాణెమ్మ, శేషు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

మొక్కజొన్నకు మద్దతు ధర ఇవ్వాలి

నంద్యాల నూనెపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మొక్కజొన్నకు కనీస మద్దతు ధర రూ.3 వేలు ప్రకటించి మార్క్‌ఫెడ్, రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటశివుడు, కొత్తపల్లి మండల రైతు సంఘం నాయకుడు శివనారాయణ, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ రూ.20 వేలు వెంటనే ఇవ్వాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యస్.మార్క్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు స్వామన్న, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

నందికొట్కూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్ టీయూ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎన్వీ కృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషా డిమాండ్ చేశారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జాకీర్, ఖాజా, నందికొట్కూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్‌రెడ్డి, ముజీబ్, జిల్లా నాయకులు మల్లికార్జునరెడ్డి, జంగిల్ సాహెబ్, కరుణాకర్, ఆది శేషగిరి, నాగన్న పాల్గొన్నారు.

'వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి'

నంద్యాల నూనెపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వ ఎస్టీ కళాశాల బాలుర వసతిగృహ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి రాంబాబు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయక్ డిమాండ్ చేశారు. సోమవారం వసతిగృహ విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు బన్నీ, వాసునాయక్, చంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

పాణ్యం, నవంబరు 3 : (ఆంధ్రజ్యోతి) మండలంలోని మోడల్ పాఠశాల విద్యార్థులు జాతీయ సబ్ జూనియర్ టార్గెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో అత్యంత ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దినేష్‌బాబు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో నిర్వహించిన జాతీయ టార్గెట్ బాల్ పోటీలతో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొని తృతీయ స్థానం సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాహిల్, చైతన్య, దుర్గేష్‌లను కోచ్ గణేష్, పీడీ కిరణ్‌కుమార్ రెడ్డిలను పాఠశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలకు రక్షణ కల్పించాలి

ఆత్మకూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పందులు, కుక్కలు, ఆవుల నుంచి ప్రజలను కాపాడాలని సీపీఎం నాయకులు రణధీర్, సురేంద్ర, ఇస్మాయిల్, వీరన్న కోరారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మున్సిపల్ అధికా రులు స్పందించి కుక్కలు, పందులు, ఆవుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

సృజనాత్మకతను అలవర్చుకోవాలి

ఆత్మకూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సృజనాత్మకతను అలవర్చుకోవాలని వృత్తి విద్యా బోధకులు మురళీకృష్ణ, శిక్షకులు రంగస్వామి, నూర్‌మహ్మద్, అబ్దుల్‌కలాం అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు వృత్తి విద్యా నైపుణ్య పోటీలను నిర్వహించారు. ఉత్తమ ఆవిష్కరణలను రూపొందిన విద్యార్థులను ఈ నెల 7న నంద్యాలలో జరిగే జిల్లా స్థాయి వృత్తి విద్యా నైపుణ్య పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దేవానంద్ ఉన్నారు.

గని గ్రామానికి బస్సు సర్వీసు

గడివేముల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు నుంచి వెలుగోడు మీదుగా గని గ్రామానికి ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును సోమవారం టీడీపీ నాయకులు మురళీమోహన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు హర్షవర్ధన్, ప్రసాద్, నారాయణరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

మహానందిలో ఎమ్మెల్యే బుడ్డా పూజలు



ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి ఆహ్వానం పలుకుతున్నఈవో

మహానంది, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకొని దైవదర్శనం కోసం మహానందికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ ముఖ మంటపం వద్ద ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు స్వాగతం పలికారు. ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లకు అభిషేకార్చన పూజలను జరిపారు. కల్యాణమంటపంలో వేదపండితులు ఆశీర్వదించారు. ఈవో ఎమ్మెల్యేను సన్మానించి మోమెంటోను అందచేసారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్ట్ ఛైర్మన్ బన్నూరి రామలింగారెడ్డి, టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి నరాల మౌళీశ్వరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం విశ్రాంతి భవనంలో పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిశారు.

బాలికలు ఆత్మవిశ్వాసంతో ఉండాలి

మహానంది, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజంలో బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని నంద్యాల శక్తి టీం సభ్యుడు ప్రసాద్ సూచించారు. సోమవారం మసీదుపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. సమావేశంలో శక్తిటీం సభ్యులు మహ్మద్ రఫీ, స్నేహలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

కొత్తపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మేరీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత అధ్యక్షత వహిస్తారన్నారు. ముఖ్య అతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, మండల కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు పాల్గొనాలని, ఆయా శాఖల మండల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలన్నారు.

పంటనష్టం జాబితా ప్రదర్శన

వెలుగోడు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలు, రైతుల జాబితా సిద్ధం చేసి వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద అందుబాటులో ఉంచామని ఏవో స్వాతి తెలిపారు. మండలంలో తుఫాన్ కారణంగా 576 మంది రైతులకు చెందిన 484 ఎకరాలలో పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు.

కొత్తూరు హుండీ ఆదాయం లెక్కింపు

పాణ్యం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ హుండీ సోమవారం లెక్కించారు. హుండీ ద్వారా రూ. 24.69 లక్షలు, బంగారు 10 గ్రాముల 500ల మిల్లీగ్రాములు, వెండి 747 గ్రాముల వచ్చినట్లు ఈవో రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి హరిశ్చంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్యస్వామి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చెస్ విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందిస్తున్న సహదేవుడు

నంద్యాల హాస్పిటల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా చెస్ సంఘం, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి ఓపెన్ చదరంగం పోటీల్లో విజేతలకు పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి నగదు, పతకాలు, ట్రోఫీలు అందజేశారు. జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి పోటీలు నిర్వహించారు. డా.గెలివి సహదేవుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డా.రవికృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి జనార్దన్, చంద్రశేఖర్, వెంకటరావు, గెలివి శ్రీకాంత్, మణికంఠ, సుజాత పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో సేవలు



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జూపాడుబంగ్లా, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అంటుబాటు ఉండి ప్రభుత్వ సేవలు అందించాలని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. సోమవారం తాటిపాడు గ్రామంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన గ్రామ సచివాలయం, రైతుసేవా కేంద్రాల నూతన భవనాలను టీడీపీ నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్రశివానందరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం వీరభద్రస్వామిదేవాలయంలో కార్తీక వనభోజనం చేశారు. ఎంపీడీవో గోపికృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఏవో కృష్ణారెడ్డి, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు బషీర్, నాగేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

శనగలబసవన్నకు ప్రత్యేక పూజలు

శ్రీశైలం నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైల క్షేత్రంలో నందీశ్వరుడికి త్రయోదశి పూజలు చేసినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నందీశ్వరునికి శనగలు నైవేద్యంగా సమర్పించారు. అలాగే పంచమఠాల్లో సోమవారం పూజలు చేసినట్లు స్థానాచార్యులు పూర్ణానందారాధ్యులు తెలిపారు. కళారాధనలో భాగంగా దక్షిణ మాడవీధిలో ఏర్పాటుచేసిన కళావేదికపై కర్నూలుకు చెందిన గీతాంజలి బృందం ఆలపించిన భక్తిగీతాలు యాత్రికులను అలరించాయి.

త్వరలో కాల్వలకు మరమ్మతులు

నంద్యాల రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ ప్రభావంతో కోతకు గురైన తెలుగుగంగ కాల్వలకు త్వరలో మరమ్మతులు చేయిస్తామని తెలుగుగంగ ప్రాజెక్టు చైర్మన్ గంగవరం కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం కోతకు గురైన కాల్వలను ఆయన పరిశీలించారు. నివేదిక ను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.

పెట్రోల్ బంకు తనిఖీ

ఆత్మకూరు, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భారత్ పెట్రోల్ బంకులో విక్రయించే పెట్రోల్‌లో నీరు కలిశాయని వినియోగదారులు ఆందోళన చేపట్టారు. సోమవారం తహసీల్దార్ రత్నరాధిక, డీటీ ఆంజనేయులు, పౌరసరఫరాల విభాగం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు పెట్రోల్ బంకు ను తనిఖీ చేశారు. పెట్రోల్‌లో నీళ్లు కలిసినట్లు గుర్తించారు. ట్యాంకులు మార్చే వరకు విక్రయాలు నిలిపివేయాలని అధికారులు ఆదేశించారు.

మద్యం దుకాణానికి దరఖాస్తుల ఆహ్వానం

నందికొట్కూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పగిడ్యాల మండలంలోని గీత కులాల మద్యం దుకాణానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్‌శాఖ సీఐ రా మాంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు నందికొట్కూరు ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

రోడ్డు ప్రమాద క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన కోట్ల



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి

డోన్ టౌన్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కర్నూలు-బెంగళూరు జాతీయ రహదారి జీఆర్‌సీ ఫంక్షన్ హాలు సోమవారం వద్ద బెంగళూరు నుంచి హైదరాబాదు వెళ్తున్న ఓ కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులోని పలువురికి గాయాలయ్యాయి. అటు వైపు వెళ్తున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గుర్తించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఎమ్మెల్యే ఆదేశించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కోట్లకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

గృహ నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోండి

చాగలమర్రి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులు గృహ నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ నవీన్ సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద గృహాలు మంజూరయ్యాయని, వీటికి ప్రభుత్వం ఒక్కో గృహ నిర్మాణానికి రూ.1.59 లక్షలు మంజూరు చేస్తుందని అన్నారు. అవసరమైన వారు ఆధార్‌కార్డ్, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఉపాధిహామీ జాబ్ కార్డు, స్థలానికి సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్లను 5వ తేదీ లోపు సచివాలయాల్లో గానీ, హౌసింగ్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

కోవెలకుంట్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): బైక్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోవెలకుంట్ల ఎస్ఐ మల్లికార్జునరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ముదిగేడు రహదారిలో ఎస్ఐ వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు, లైసెన్సు, హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు. ఎస్ఐ మాట్లాడుతూ డ్రైవర్లకు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు అన్నదానం

బేతంచెర్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శేషారెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో బండికారి వెంకటయ్య కుమారుడు బండికారి మహేంద్ర (గోవిందిన్నె) సహకారంతో రోగులు, గర్భిణులు, బాలింతలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మధు సుధాకర్ రెడ్డి, వలిబాషా, కేశల్ నాయుడు, సాహేబ్, రవికుమార్, రామకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

కొలిమిగుండ్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభించారు. కోచ్ మనోహర్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న ఈ శిక్షణ తరగతులను టీడీపీ నాయకుడు అంబటి జయలక్ష్మీరెడ్డి, మాజీ ఎంపీపీ వీర ప్రకాష్‌రెడ్డి, స్కూల్ చైర్మన్ చంద్రశేఖరరెడ్డిలు ప్రారంభించారు. ఈ జిల్లా జట్టు త్వరలో రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున ఆడనున్నారు.

రోడ్డు భద్రత పాటించాలి: ఆర్టీవో



అవగాహన కల్పిస్తున్న ఆర్టీవో క్రాంతి కుమార్

డోన్ రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భద్రతకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డోన్ ఆర్టీవో క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని ఆర్టీవో కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల ఇన్‌చార్జిలకు, యజమానులకు ఆయన విద్యార్థుల భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. బస్సులను చెక్ లిస్టు ప్రకారం నడుపుకోవాలని సూచించారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

కొలిమిగుండ్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న పేద ప్రజలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని మండల తెలుగు యువత అధ్యక్షుడు పేట్నీకోట హుస్సేన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పేట్నీకోట గ్రామానికి చెందిన దూదేకుల ఎర్రమ్మకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే తుమ్మలపెంట గ్రామానికి చెందిన అంబటి నారాయణమ్మకు రూ.11,200, మంగలి కోతన్నకు రూ.90,000 సీఎం సహాయ నిధి చెక్కులను గ్రామ టీడీపీ నాయకులు తోట అమర్‌నాథరెడ్డి అందజేశారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

యాగంటిలో పూజలు చేసిన మంత్రి బీసీ దంపతులు

బనగానపల్లె, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో కార్తీక రెండో సోమవారం రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, బీసీ ఇందిరమ్మ దంపతులు పూజలు చేశారు. తెల్లవారుఝామున యాగంటి క్షేత్రానికి చేరుకున్న మంత్రి బీసీ దంపతులకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ పాండురంగారెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ మౌళీశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భగుడిలో కొలువైన ఉమామహేశ్వరస్వామికి మంత్రి బీసీ దంపతులు పూజలు చేశారు. అనంతరం మంత్రి బీసీ విలేకరులతో మాట్లాడుతూ కార్తీక మాసంలో ఉమామహేశ్వరస్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. మంత్రి బీసీ దంపతులకు ఆలయ ఏసీ పాండురంగారెడ్డి, మౌళీశ్వరరెడ్డిలు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ బత్తుల బాలిరెడ్డి, పాతపాడుసర్పంచ్ మహేశ్వరరెడ్డి, బత్తుల భాస్కర్‌రెడ్డి, ఆర్‌సీ నాగిరెడ్డి, బాలనాయుడు, నారాయణరెడ్డి, శ్రీరాములు, భరతుడు, బత్తుల గోపాల్‌రెడ్డి, రామశేఖర్ పాల్గొన్నారు.

● బనగానపల్లె పట్టణంలోని నాలుగు స్తంభాల గుడిలోని భవాని ఈశ్వర మార్కాండేయ స్వామి ఆలయంలో ఆలయ నిర్వాహకుడు కోట చిన్నవెంకట సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

● మండలంలోని పలుకూరు రామేశ్వర ఆలయంలో కార్తీక ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు భాస్కరయ్య పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం కార్తీక మాస పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు కుందూ నదిలో దీపాలు వదిలి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మాయలూరు గ్రామంలోని శివాలయంలో గ్రామస్థులు అభిషేకాలు చేశారు. అర్చకుడు భాస్కరశర్మ భక్తులుకు తీర్థ ప్రసాదాలు అందించారు.

దొర్నిపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భాగ్యనగరంలోని రామాలయం, దొర్నిపాడు శివాలయాల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. భక్తులకు పురోహితులు ప్రసాద్‌శర్మ, నాగేశ్వరయ్య తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్యాపిలి: పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి, ఈశ్వరస్వామి, భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు.

చాగలమర్రి: చాగలమర్రి గ్రామంలోని కోదండ రామాలయంలో మహిళలు కార్తీక మాసం సందర్భంగా విష్ణుసహస్ర పారాయణం చేశారు. శివపార్వతులకు పూజలు, అభిషేకాలు చేశారు. శివపార్వతుల పల్లకి ఉత్సవం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● మండలంలోని రామలింగేశ్వర, భీమలింగేశ్వర, బుగ్గమల్లేశ్వర, భైరవీశ్వర ఆలయాల్లో సోమవారం మహిళలు దీపాలు వెలిగించారు. శివపార్వతులకు పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయాల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.

రుద్రవరం: మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రుద్రవరంలోని భాస్కర నందీశ్వరాలయాన్ని విద్యుద్దీపాలతో అలకరించారు. శివుడికి బిల్వ పత్రాలు సమర్పించి అభిషేకం చేశారు. మహిళలు దీపాలు వెలిగించారు.

కొలిమిగుండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. మహిళలు వేకుజాము నుంచే ఆలయాలకు వెళ్లి కార్తీక దీపాలు వెలిగించి, అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.







భాగ్యనగరంలోని రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు, ప్యాపిలిలో ఈశ్వరస్వామి ఆలయంలో.., వాసాపురంలో..



యాగంటి క్షేత్రంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, బీసీ ఇందిరమ్మ



మాయలూరులోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



భీమలింగేశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



కొలిమిగుండ్లలో..

సమన్వయంతో పని చేద్దాం: మంత్రి బీసీ

సంజామల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో పనిచేసి వాటిని కైవసం చేసుకుందామని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సంజామల టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజల్లో తీసుకెళ్లాల్సిన బాధ్యత టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు సముచితస్థానం ఉంటుందన్నారు.

● అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండి సేవలు అందించాలన్నారు.

● మౌలిక వసతులు కల్పించండి: సంజామల పెండేకంటి నగర్‌లో అధ్వానంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో 15రోజుల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యాశాఖ అధికారికి మంత్రి బీసీ ఆదేశించారు. సోమవారం ఆయన అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాలు, కోడిగుడ్లు ఇస్తున్నారా అని చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మూసాని చంద్రశేఖర్ రెడ్డి, ప్రసాద రెడ్డి, విష్ణుశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, పసుపల మహమ్మద్, ఆకుమళ్ల సొసైటీ చైర్మెన్ ఉప్పలూరి మోహన్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, తిమ్మయ్య, ఎస్‌ఆర్‌బీసీ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ మల్కి హుసేన్, మద్దిలేటి, సుబ్బారావు, రవి, మాధవ, బత్తుల ప్రతాప్ రెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ గోవిందు, ఎంపీడీవో సాల్మన్, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఏవో జ్యోతి పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా: బీసీ

బనగానపల్లె: నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. మంత్రి స్వగ్రామమైన యనకండ్లలో 1.90 కోట్లతో నిరిస్తున్న జడ్పీ ఉన్నతపాఠశాల భవనానికి మంత్రి బీసీ దంపతులు సోమవారం భూమి పూజ చేశారు. గ్రామంలో రూ.40లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి బీసీ ప్రారంభించారు. అనంతరం యనకండ్లలో టీడీపీ కార్యాలయం నిర్మాణానికి మంత్రి భూమి పూజ జేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ చిన్నారులతో మాట్లాడుతున్న మంత్రి బీసీ

సీఎం రిలీఫ్ పేదలకు వరం

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 41 మందికి రూ.26లక్షల విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మంత్రి బీసీ మాట్లాడుతూ పేదలకు కూటమి ప్రభు త్వం కనీవిని ఎరుగని రీతిలో వైద్య సహాయం అందిస్తోందన్నారు.

మహిళా క్రికెట్ టీంకు అభినందనలు: మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో భారత క్రికెట్ టీం విజయం సాధించడంపై రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై మహిళా క్రికెట్ టీం సాధించిన విజయం భారతీయుల హృదయాల్లో ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటుందన్నారు.

మృతులకు మంత్రి సంతాపం: తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందడంపై రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సోమవారం సంతాపం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

డోన్ రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరం గ్రామంలో బోయమణి చెందిన ఇంట్లో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో ఉన్న బట్టలు, వస్తు సామగ్రి మంటలకు కాలిపోయాయి. సమాచారం అందుకున్న డోన్ అగ్నిమాపక సిబ్బంది ధర్మవ రంలోని బాధితురాలి ఇంటికి చేరుకుని అక్కడ మంటలను ఆర్పేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టీవీ, స్టబిలైజర్, దుస్తులు, రూ.15వేలు నగదు, వంట సామగ్రి, ధాన్యం కాలిబూడిదయ్యాయని బాధితులు తెలిపారు.

లోతట్టు వంతెనకు గండి

చాగలమర్రి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని జ్ఞానాపురం గ్రామానికి వెళ్లే రహదారిలో భవనాశిపైగల లోతట్టు వంతెనకు గండి పడింది. తుఫాన్ వర్షానికి పైకప్పు దెబ్బతిని గండి పడింది. రెండు చోట్ల స్లాబ్ బీటలు వారి గండిపడటంతో వాహనదారులు, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

బనగానపల్లె, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని కైప జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను గ్రామస్థులు, ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానించారు. కైప హెచ్ఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న భాస్కర్‌రెడ్డి, రామకోటి, హుసేన్, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్బరాయుడులను ఘనంగా సత్కరించారు.

ఉపాధ్యాయుడికి అభినందన

కొలిమిగుండ్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసి పాఠశాలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు వచ్చేలా చేసిన ఉపాధ్యాయుడు రామయ్యను ఉమ్మాయిపల్లె గ్రామస్థులు అభినందించారు. సోమవారం మండలంలోని ఉమ్మాయిపల్లె తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామయ్య బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆయన్ను సన్మానించారు. సర్పంచ్ లక్ష్మీదేవి, జయానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాబార్డు సేవలు హర్షణీయం

ప్యాపిలి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): రైతుల జీవనోపాధి కోసం నాబార్డు అందిస్తున్న సేవలు హర్షణీయమని డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని పీఆర్‌పల్లి గ్రామంలో సొసైటి ఫర్ రూరల్ డెవలప్‌మెంటు సంస్థ ఆధ్వర్యంలో రైతుల జీవనోపాధి పథకాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహ కారంతో నాబార్డు సంస్థ రైతులకు తమ వంతు సహాయ, సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జయరామిరెడ్డి, శ్రీరాములు, శ్రీరామిరెడ్డి, రామాంజినేయులు, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

భూ రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

చాగలమర్రి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వేను సర్వేయర్లు, వీఆర్వోలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం మండ లంలోని రాంపల్లే గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వే పనులను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్‌పీఎంలు, భూసరిహద్దులు, భూమి యాజమాన్య వివరాలు పారదర్శకంగా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో వివాదాలు రావని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ల అధికారి రామ్మోహన్, డివిజన్ సర్వేయర్ నీలకంఠం, మండల సర్వేయర్ దేవరాజు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

బనగానపల్లె ఎంపీడీవోగా నాగరాజు

బనగానపల్లె, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): బనగానపల్లె ఎంపీడీవోగా నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో బనగానపల్లె ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాజుకు పదోన్నతి లభించింది. గత నెల రోజుల నుంచి నియోజక వర్గంలోని బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లో ఇన్‌చార్జి ఎంపీడీవోలుగా ఉన్నారు. ఎట్టకేలకు రెగ్యులర్ ఎంపీడీవోగా నియమించడంతో ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

పాదయాత్రకు న్యాయవాదుల సంఘీభావం

కోవెలకుంట్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులపై జరుగు తున్న దాడులను అరికట్టే విధంగా చట్టం తేవాలని డోన్ న్యాయవాదులు లక్ష్మిశెట్టి ప్రసాద్, ఈశ్వరయ్య, సదానందం చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా కోవెలకుంట్ల న్యాయవాదులు సోమవారం నంద్యాల చేరుకుని సంఘీభావం తెలిపారు. కోవెలకుంట్ల న్యాయవాదుల సంఘం ప్రెసిడెంటు ఓబులేసు, సెక్రెటరీ రమేశ్, న్యాయవాదులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

బేతంచెర్ల చేరుకున్న వేంకటేశ్వరస్వామి రథం

బేతంచెర్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పురస్కరించుకుని కర్నూలు నగరం పాతబస్టాండు సమీపంలో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయం నుంచి 14వ సారి తిరుమలకు బయలుదేరిన వేంకటేశ్వరస్వామి రథంతో పాటు భక్తి చైతన్య మహా పాదయాత్ర భక్తులు బేతంచెర్లకు సోమవారం చేరుకుంది. స్వామివారి రథానికి పాదయాత్ర భక్తులకు బేతంచెర్ల భక్త బృందం ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర భక్తులు పాలూరి శివయ్య, మాదన్నలు మాట్లాడుతూ భక్తి చైతన్య యాత్ర ఆధ్వర్యంలో కర్నూలు నుంచి ఓర్వకల్లు బేతంచెర్ల బనగానపల్లె, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, పొద్దుటూరు మీదుగా 12 రోజుల పాటు దాదాపు 850 మంది భక్తులతో ఈ మహా పాదయాత్రతో తిరుమల చేరుకుంటుందన్నారు.

పాఠశాలలో నైపుణ్య పోటీలు

బనగానపల్లె, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మోడల్‌స్కూల్, జూనియర్ కళాశాలలో ఒకేషనల్ విద్య అధ్వర్యంలో సోమవారం నైపుణ్య పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలకు 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మి పాల్గొని వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించి తగు సూచనలిచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 7వతేదీన జిల్లా స్థాయిలో తమ ప్రదర్శనలను ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ప్రదర్శించడానికి వెళ్తార న్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జడ్జిలుగా సైన్సు ఉపాధ్యాయుడు కామేశ్వర రావు, కాంతారావు, సీనియర్ టీచర్ శేఖర్ హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు పరిశీలించి ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేశారు.

కొలిమిగుండ్ల: స్థానిక మోడల్‌స్కూల్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రయోగాత్మక ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. సోమవారం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శివశంకర్, ఒకేషనల్ ట్రైనర్స్ అఫ్సర్‌బాషా, రామ్మోహన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. తెలుగు అధ్యాపకులు గురప్ప, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

బేతంచెర్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని అంబాపురం గ్రామం లో చేపట్టారు. ప్రజల మద్దతుతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాని చేపట్టినట్లు ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, మండల వైసీపీ నాయకులు చంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామచంద్రుడు, నాయకులు గూని నాగరాజు, కుంచా తిరుమలేశ్వరరెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ ప్రయత్నాలను మానుకోవాలి

డోన్ రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం మానుకోవాలని డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం కామగానిగుంట్ల సోంపురం, కనపకుంట గ్రామాల్లో వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన కోటి సంతకాల సేకరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డోన్ జడ్పీటీసీ సభ్యుడు రాజ్‌కుమార్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామచంద్రుడు, పార్టీ మండల కన్వీనర్ సోమేష్ యాదవ్, కామగానిగుంట్ల గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి



తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కోవెలకుంట్ల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలకు, ఇళ్లల్లోకి నీరు చేరి కూలిన మట్టిమిద్దెలకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులు నవీన్ మాదిగ, దండు రామసుబ్బయ్య, రాయలసీమ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులేసు ఆధ్వర్యంలో సోమవారం కోవెలకుంట్ల తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు పవన్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని కోరారు.

రైతులను ఆదుకోవాలి

ప్యాపిలి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం రైతు విభాగ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని జలదుర్గం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో సమావేశం జరిగింది. రామచంద్రుడు మాట్లాడుతూ మొంథా తుఫాన్‌తో డోన్, ప్యాపిలి మండలాల్లో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. కంది, సజ్జ, టమోట, మొక్కజొన్న తదితర పంటలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టాన్ని అంచనావేసి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిన్నరహిమాన్, శివరాం, సుబ్బరాయుడు, రామాంజినే యులు, నక్కి శ్రీకాంత్ పాల్గొన్నారు.